నిజాంపేట నుంచి బయలుదేరుతున్న ఎంపీపీ సిద్ధిరాములు, బీఆర్ఎస్ శ్రేణులు

కొల్చారం నుంచి నల్గొండ సభకు వెళ్తున్న మండలా ధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, బీఆర్ఎస్ శ్రేణులు

చేగుంట నుంచి రాజిరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేట నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ : నల్గొండ బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రప్రాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు

చలో నల్లగొండ

- కేసీఆర్ సభకు తరలివెళ్లిన గులాబీ కార్యకర్తలు
- సమరానికి బీఆర్ఎస్ శ్రేణుల శంఖారావం

మెదక్ జిల్లా నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళ వారం నల్లగొండ జిల్లాకేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ సభకు తరలివెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కేసీఆర్ నిర్వహిస్తున్న నల్లగొండ సింహగర్జనకు భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు తరలివెళ్లారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను కాపాడుకోవడానికి నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళ వారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. తెలంగాణను ఆగం చేయడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ శ్రేణులు పోరుబాటకు సిద్ధమయ్యాయి.

- మెదక్ జిల్లానెట్ వర్క్, ఫిబ్రవరి 13

అల్లాదుర్గం : తరలి వెళ్తున్న మండలాధ్యక్షుడు నర్సింహులు, నాయకులు

తూప్రాన్ నుంచి సభకు తరలివెళ్తున్న తూప్రాన్ పట్టణాధ్యక్షుడు సతీశ్ చారి, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్ నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, నేతలు

'పది' పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాపన్నపేట, ఫిబ్రవరి 13 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధకిషన్ సూచించారు. మంగళవారం పాపన్నపేట ఉన్నత పాఠశాలతో పాటు, కేజీబీవీతోపాటు చీకోడ్, లింగయ్యపల్లి గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు 10/10 సాధిస్తే ట్రిపుల్ ఐటీలో అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా సమయానుసారంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

ఎంపీడీవోలకు పోస్టింగ్ ఉత్తర్వులు అందజేత

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో వివిధ జిల్లాల నుంచి మెదక్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు మంగళవారం జిల్లాకు వచ్చిన 13 మంది ఎంపీడీవోలకు పోస్టింగ్ ఉత్తర్వులను జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్ జడ్పీ కార్యాలయంలో అందజేశారు.

ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్

మైనార్టీ యువతకు స్వయం ఉపాధిపై శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : మైనార్టీ నిరుద్యోగ యువతీయువకులకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి జెమ్లానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్‌పై శిక్షణ, ఉపాధిపై మైనార్టీ యువతకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 44 ఏండ్లలోపు వయస్సున్న మైనార్టీ అభ్యర్థులు ఈనెల 19వ తేదీలోగా కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. పూర్తి మిగతా వివరాలకు 8142741976 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

చేగుంట ఎస్సైగా బాలరాజు

చేగుంట, ఫిబ్రవరి 13 : చేగుంట ఎస్సైగా బాలరాజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై హరీశ్ గౌడ్ కామారెడ్డి జిల్లా తాడ్వాయికి బదిలీపై వెళ్లగా, పెద్దశంకరంపేట నుంచి బాల్‌రాజు బదిలీపై చేగుంట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై బాలరాజు తెలిపారు.

నీట్‌కు అర్హత సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థినులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినులు సంధ్య (53.03), నందిని (83.08) జేఈఈలో అత్యుత్తమైన మార్కులు సాధించి నీట్‌కు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేఖ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందిని, సంధ్యను ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందించారు.

శానిటేషన్ డ్రైవ్ పనుల పరిశీలన

నిజాంపేట, ఫిబ్రవరి 13 : మండలవ్యాప్తంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ మేరకు మంగళవారం నందిగామ, రజాక్‌పల్లి గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులతోపాటు డిజిటల్ అక్షరాస్యత సర్వేను డీఎల్పీవో సతీశ్‌కుమార్ పర్యవేక్షించారు.రజాక్‌పల్లిలో గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఆరిఫ్‌హుస్సేన్, గీతాంజలి, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

కర్నాల్‌పల్లిలో సోషల్ ఆడిట్..

చేగుంట, ఫిబ్రవరి 13 : చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో ఉపాధిహామీ పనులపై బుధవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. గత సంవత్సం చేపట్టిన ఉపాధిహామీ పనులపై అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారు. సోషల్ ఆడిట్‌లో పంచాయతీ కార్యదర్శి జగదీశ్, అధికారులు పాల్గొన్నారు.

చిరుత సంచారం.. భయాందోళనలో ప్రజలు

చేగుంట, ఫిబ్రవరి 13 : మండలంలో చిరుత సంచరించడంతో పలు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పదిహేను రోజుల క్రితం చేగుంట, నార్సింగి, రామాయంపేట మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇబ్రహీంపూర్, ప్రగతి ధర్మారం, చిట్టోజిపల్లి, రాంపూర్, ఆనంతసాగర్, కర్నాల్‌పల్లి గ్రామాల్లో చిరుత సంచరిస్తున్నట్లు స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. రెండు రోజుల క్రితం చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మెట్టు వద్ద చిరుత కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. రుక్మాపూర్ సమీపంలో కెనాల్ కాలువల పనులు చేస్తున్నవారు చిరుతను చూసినట్లు కూలీలు పేర్కొంటున్నారు. ఫారెస్టు అధికారులు స్పందించి చిరుతను బంధించాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

చేగుంట : రుక్మాపూర్‌లో కెనాల్ పనులు జరుగుతున్న ప్రాంతంలో కనిపించిన చిరుత

చిన్నారికి విటమిన్ 'ఏ' ద్రావణాన్ని వేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు

చిన్నారులకు విటమిన్ 'ఏ' ద్రావణం ఇవ్వాలి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13 : ఐదేండ్ల లోపు చిన్నారులకు విటమిన్ ' ఏ ' ద్రావణాన్ని అందించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు సూచించారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు విటమిన్ 'ఏ' ద్రావణాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిసింధు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు విటమిన్ 'ఏ' ద్రావణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా విటమిన్ 'ఏ' ద్రావణాన్ని అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట, ఫిబ్రవరి 13 : ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పొడ్చన్‌పల్లితండా, నార్సింగి గ్రామాల్లో ఉపాధి నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాపన్నపేట మండలానికి రూ.3 కోట్లు ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని, ప్రతి గ్రామానికి రూ.10 లక్షలు కేటాయించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. పొడ్చన్‌నపల్లితండాలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు. రూ.3 లక్షల నిధులతో ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 2 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రకటించారు. సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు శ్రీధర్, సతీషప్ప, సత్యనారాయణ, సంగమేశ్వర్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, పీఆర్ ఏఈ గోపాల్ పాల్గొన్నారు.

పొడ్చన్‌పల్లితండాలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రోహిత్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, అధికారులు

బ్యాంక్ లింకేజీలో మెదక్ ప్రథమ స్థానం

మెదక్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : 2023 ఆర్థిక సంవత్సరం త్రైమాసికానికి సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వంద శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలో మెదక్ జిల్లాకు ప్రథమ స్థానం రావడం మనకు గర్వకారణమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి సంస్థ కూడా వంద శాతం లక్ష్యం సాధించిందన్నారు. మొత్తం రుణ ప్రణాళికలో వ్యవసాయ, వ్యాపార, ముద్ర, వీధి వ్యాపారులు, మహిళలు, యువతకు రుణాలు పంపిణీ చేశామన్నారు. మొత్తం రుణ ప్రణాళికలో రూ.3796.28 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యానికి రూ. 2874. 32 కోట్ల లక్ష్యం సాధించి మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ బ్యాంక్ రూపొందించిన 'పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోవిందు, మెప్మా పీడీ ఇందిర, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా లీడ్ మేనేజర్ పీఎన్ మూర్తి, జిల్లా లీడ్ అధికారి రెహమాన్, నాబార్డ్ డీడీ ఎం తిమోతి, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ అరుణజ్యోతి, ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

సరస్వతీ మాత ఆలయం

నేడు వసంత పంచమి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : వసంత పంచమి పురస్కరించుకొని జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని బోరంచమ్మ ఆలయంతోపాటు మెదక్ మండలం పేరూరు లోని గరుడగంగ సరస్వతీమాత ఆలయం వసంత పంచమి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. సరస్వతీ ఆలయాల్లో బుధవారం తెల్లవారుజామున సుప్రభాత సేవ, వేద పారాయణం, పంచామృత అభిషేకాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మున్సిపల్ దుకాణాల వేలం వాయిదా

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రం మెదక్ పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపాలిటీకి చెందిన 17 దుకాణాలకు బుధవారం బహిరంగ వేలం వేయాల్సి ఉండగా అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల్లో బహిరంగ వేలంపాట నిర్వహించే తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

నేడు డీఈఈ సెట్ ధృవీకరణ పత్రాల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఎడ్), డిప్లొమా ఇన్ ప్రీ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో మొదటి, రెండో దశలో సీట్లు పొందలేని విద్యార్థులకు 3వ పేజ్‌లో అవకాశం కల్పిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో గతంలో ధృవీకరణ పరిశీలనకు రానివారు ఈ నెల 14న హవేళీఘనపూర్‌లోని జిల్లా విద్యా శిక్షణా సంస్థలో నేరుగా సంప్రదించాలని సూచించారు. 15 నుంచి 17వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్, 22న సీట్లు కేటాయిస్తామన్నారు. సీటు పొందినవారు 23 నుంచి 26వ తేదీ వరకు అలాంట్‌మెంట్‌ను డోన్‌లోడ్ చేసుకుని ఈ నెల 28 లోగా కేటాయించిన కళాశాలల్లో అడ్మిషన్ పొందాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు సూచించారు.

చిన్నశంకరంపేట ఎంపీడీవోగా జగదీశ్వరచారి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13 : చిన్నశంకరంపేట ఎంపీడీవోగా జగదీశ్వరచారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ప్రవీణ్ బదిలీ కాగా, నిజాంపేట ఎంపీడీవోగా పని చేసిన జగదీశ్వరచారి చిన్నశంకరంపేటకు బదిలీపై వచ్చారు.

చిలిపిచెడ్ ఎంపీడీవోగా ఆనంద్

చిలిపిచెడ్, ఫిబ్రవరి 13 : ఎంపీడీవోగా ఆనంద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా బిబ్కొంద మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహించి ఆనంద్ బదిలీపై చిలిపిచెడ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపీడీవోను వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి గోవిందు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13 : ప్రతి రైతు నెలాఖరులోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని రైతులకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవిందు సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మెదక్ జిల్లావ్యాప్తంగా 7772 మంది రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు. పది రోజులపాటు ఈ-కేవైసీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి రైతుతో ఈకేవైసీ చేయించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. నెలాఖరులోగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఏవో లక్ష్మీప్రవీణ్ ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

మహిళలకు కుట్టు శిక్షణ సామగ్రిని అందజేస్తున్న జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, అధికారులు

వెల్దుర్తి, ఫిబ్రవరి 13 : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, కుటుంబాలకు అండగా నిలవాలని జడ్పీటీసీ రమేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో నాబార్డు ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్‌పై శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ శిబిరాన్ని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు మహిళలతోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో మగ్గం వర్క్‌కు డిమాండ్ ఉందని, మహిళలు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాబార్డ్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు మగ్గంవర్క్‌పై 20 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజనంతో పాటు ప్రతిరోజూ రూ. 50 ఉపకార వేతనం ఇస్తామన్నారు. కార్యక్రమం లో ఎంపీవో విఘ్నేశ్వర్, ఏపీవో శంకరయ్య, సీసీ కిషన్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు సన, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్టార్‌లో అనేక అవకాశాలు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధ్యాపకుడు మహేశ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : ప్రైవేట్ సెక్టార్‌లో విద్యావంతులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు మహేశ్ అన్నారు. మంగళవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఐసెట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. డిగ్రీ తరువాత ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాలను అధ్యాపకుడు మహేశ్ వివరించారు. ఐసెట్, ఎంబీఏ, ఎంసీఏ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలని? అనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అంకిత భావంతో, ఇష్టపడి చదవాలని సూచించారు. సదస్సులో ప్రొఫెసర్ శరత్‌రెడ్డి, అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, ము రళి, హరిత, నిదర్శిని,అంజయ్య పాల్గొన్నారు.

వడియారంలో స్వపరిపాలన దినోత్సవం

చేగుంట : వడియారంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

చేగుంట, ఫిబ్రవరి 13 : మండలంలోని వడియారం పాఠశాలలో విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హెచ్ఎం నవాత్ సురేశ్, కాంప్లెక్స్ హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు వసంత, ప్రియదర్శిని, అమరేశ్వరి, సంతోషిమాత విద్యార్థులను అభినందించారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉచిత ఐటీ సేవలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13 : పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉచిత ఐటీ సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ప్రారంభించారు. ఉచిత ఐటీ సేవలను ఉద్యోగ, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 944060 7321, 9490 930765 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ బాధ్యులు మల్లారెడ్డి, రాఘవేందర్, రఘుబాబు, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రసాద్, కిషన్, వినోద్‌కుమార్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుక, ఎల్లమ్మ కల్యాణం

రేణుకాఎల్లమ్మ, జమదగ్ని కల్యాణం నిర్వహిస్తున్న వేదబ్రాహ్మణులు, హాజరైన మహిళలు

రామాయంపేట, ఫిబ్రవరి 13 : రామాయంపేట పట్టణంలోని రేణుకాఎల్లమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం గౌడ సంఘం అధ్వర్యంలో రేణుకాఎల్లమ్మ, జమదగ్ని కల్యాణం నిర్వహించారు. కల్యాణ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ ఏసుగారి రమేశ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ నాగులు, నాయకులు రాంచందర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, నరేందర్, ముత్యంరెడ్డి, పండరీగౌడ్, స్వామిగౌడ్, దామోదర్, అశోక్, సంతోష్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, గణేశ్, ఈశ్వర్‌గౌడ్, యాదగిరిగౌడ్, రవీందర్‌గౌడ్, చాకలి వెంకటి ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13 : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రామాయంపేట సీఐ వెంకటేశ్ సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై నారాయణ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

అల్లాదుర్గం, ఫిబ్రవరి 13 : రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనదారులు రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్సై ప్రవీణ్‌రెడ్డి సూచించారు. అల్లాదుర్గం మండలంలో నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని చిల్వేర్, మాదాపూర్, పెద్దాపూర్, రాంపూర్, ఐబీతండా, సీతానగర్ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లుగా గుర్తించామన్నారు. ఈ ప్రాంతాల్లో వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్తున్నారని, ఆ సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. రాంగ్ రూట్లో ప్రయాణించి ప్రమాదాలకు గురైతే ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు పోలీస్‌శాఖకు సహకరించాలని ఎస్సై ప్రవీణ్‌రెడ్డి కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

CHANGE OF NAME

★I, PATHLOTH PUSHPA, D/o. Pathloth Chandulal, R/o. H.No. 7-41, Challagidda Thanda, Ryakal, Narayankhed (M), Sangareddy (Dist.), T.S., Aadhar No. 2709 6564 4209. Change My Name KARRA PUSHPA to PATHLOTH PUSHPA, D/o. Pathloth Chandulal for all future purpose.
NT-NAR

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు హెచ్చరించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.